క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని సరూర్‌నగర్ డివిజనల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ మన్సూరాబాద్, సిరీస్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు 11కేవీ మోహన్‌నగర్, అల్కాపురి ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 11కేవీ చిత్రలేఅవుట్, మారుతీనగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్లు తెలిపారు.

మీర్‌పేటలో

మీర్‌పేట: చెట్ల కొమ్మల తొలగింపు సందర్భంగా శుక్రవారం 11కేవీ ఆర్‌ఎన్‌రెడ్డినగర్ ఫీడర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మీర్‌పేట ఏఈ ఎస్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. హనుమాన్‌నగర్, ఆర్‌ఎన్ రెడ్డినగర్, ద్వారకామయి కాలనీ, లక్ష్మీనగర్, ఆదర్శహిల్స్, మధురానగర్, గణేష్‌నగర్, తిరుమలహిల్స్, రాఘవనగర్, ఎన్‌బీఆర్ ఎక్స్‌టెన్షన్, టీఆర్‌ఆర్ కాంప్లెక్స్, ఆదర్శనగర్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

జల్‌పల్లి కమిషనర్ ఎస్ వసంత



వాదే ముస్తఫాలో పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ వసంత

పహాడీషరీఫ్: మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జల్‌పల్లి కమిషనర్ ఎస్ వసంత సూచించారు. రూ.25 కోట్ల వ్యయంతో 28 డివిజన్లలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో గురువారం ఆమె ఏఈ ఆయేషాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.

కాంగ్రెస్‌తోనే భవిష్యత్



దాసర్లపల్లిలో ప్రచారం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

కందుకూరు: కాంగ్రెస్ పార్టీతోనే యువతకు మంచి భవిష్యత్ ఉందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహాచారి తెలిపారు. గురువారం మండలంలోని దాసర్లపల్లిలో యూత్ కాంగ్రెస్ డిక్లరేషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, రమేష్, యుగంధర్, వెంకటేష్, మహేశ్, శేఖర్, జగన్, శ్రీను, మల్లేష్, యాదగిరి, నరసింహ, శ్రీరాములు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

కందుకూరు: మండల పరిధిలోని సరస్వతిగూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ విజేందర్‌రెడ్డి, సర్పంచ్ రాముముదిరాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కారోబార్ యాదయ్య, అంగన్‌వాడీ టీచర్ శమంత, ఆశ వర్కర్ జ్యోతి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చరిత్రలో నిలుస్తారు

మాజీ కార్పొరేటర్ అనితారెడ్డి

హుడాకాంప్లెక్స్: టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయడం వలన సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని సరూర్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పారుపల్లి అనితాదయాకర్ రెడ్డి అన్నారు. గురువారం సరూర్‌నగర్‌లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు బాలకిషన్, కొండల్‌రెడ్డి, సుదర్శన్, మహ్మద్ సలీం పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి

తుర్కయంజాల్: అర్హులైన పేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బోసుపల్లి ప్రతాప్ కోరారు. గురువారం తుర్కయంజాల్‌లో ఆయన మాట్లాడుతూ ఇంజాపూర్‌లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ముంపునకు గురవుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్సింహ గౌడ్, శ్రావణ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ మళ్లీ షురూ..



రావిర్యాల: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



మహేశ్వరం: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కందుకూరు: పెండింగ్‌లో ఉన్న రైతు రుణ మాఫీ ప్రక్రియను పునఃప్రారంభించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.లక్షలోపు రుణాలను 45 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆయన చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు ఊరువాడ క్షీరాభిషేకం చేస్తున్నారు.

మహేశ్వరంలో..

సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజు నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి.. సంబురాలు చేసుకున్నారు.

కందుకూరులో..

రైతు రుణ మాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్‌ఎస్ నేతలు స్వాగతిస్తున్నారు. గురువారం కందుకూరు చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ రైతు బాంధవుడని, రైతు సంక్షేమం కోసం ఆయన కృషి చేస్తున్నారని కొనియాడారు.



కందుకూరు: కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



బడంగ్‌పేట: సీఎం కేసీఆర్ చితప్రటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

'హార్డ్‌వేర్' హఠావో.. తెలంగాణ బచావో

- పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు
- 7న మహా పాదయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నాదర్‌గుల్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న రైతులు

బడంగ్‌పేట్: హార్డ్‌వేర్ పార్కు ప్రతిపాదనలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధి నాదర్‌గుల్‌లో హార్డ్‌వేర్ పార్క్ వ్యతిరేఖ పోరాట కమిటీ ఉద్యమ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 7న జరిగే మహా పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. హార్డ్‌వేర్ పార్క్ హఠావో.. తెలంగాణ బచావో అనేది తమ నినాదం అని జేఏసీ సభ్యులు ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన భూ సేకరణ నోటిఫికేషన్ వలన రెండు దశాబ్దాలుగా నాదర్‌గుల్, ఆదిబట్ల, ఎంఎం కుంట, గ్రామలకు చెందిన ప్రజల భూములు, నివాస స్థలాలు అక్రమంగా స్వాధీనం చేసుకుని హార్డ్‌వేర్ పార్క్‌పేరుతో నాటి ప్రభుత్వాలు భూదోపిడీకి పాల్పడ్డాయని ఆరోపించారు. పార్కు నోటిఫికేషన్ రాక ముందే 80 శాతం భూములు నివాస స్థలాలుగా మారాయని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకుండా, వ్యవసాయానికి పనికిరాని భూమిగా నమోదు చేసి భూసేకరణ చేశారని విమర్శించారు. మా భూములు హార్డ్‌వేర్ పార్కు నుంచి తొలగించే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. ఇందులో 7న ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో నాదర్‌గుల్ నుంచి కొంగర కలాన్‌లోని కలెక్టర్ కార్యాలయం వరకు మహా పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మాదవరం రమేశ్వర్‌రావు, జేఏసీ వైస్ చైర్మన్ శ్రీరాంరెడ్డి, చంద్రారెడ్డి, జేఏసీ నాయకులు ఆనంద్ రెడ్డి, కార్పొరేటర్ ఇంద్రసేనా, శివ, సుధాకర్, నవీన్ యాదవ్, సత్యం, అశోక్, జగన్, కుమార్, లింగారెడ్డి, జంగయ్య, సుభాన్‌యాదవ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నాలాల నిర్మాణానికి రూ.35 కోట్లు

మీర్‌పేట: ఎస్ఎన్‌డీపీ రెండవ దశలో భాగంగా మీర్‌పేట కార్పొరేషన్‌కు మంత్రి సబితారెడ్డి రూ.35 కోట్లు మంజూరు చేయడంపై డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గతంలో వర్షాకాలంలో కాలనీల ప్రజల ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. నిధులను మంజూరు చేయడంతో పాటు పనులను త్వరగా ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వరదనీటి సమస్య పరిష్కారం కోసం రెండో దశలో ఎస్ఎన్‌డీపీ ద్వారా కార్పొరేషన్‌ను నిధులు విడుదల చేసినందుకు కార్పొరేషన్ ప్రజల తరఫున విక్రంరెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోండి



పశువులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కందుకూరు: ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పశు పెంపకందార్లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మంద జ్యోతిపాండు, జెడ్పీటీసీ జంగారెడ్డి సూచించారు. గురువారం కందుకూరులో సర్పంచ్ శమంతకమణి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు, ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలతో పాటు నట్టల నివారణ మందులు తాగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో టీకాలు ఇప్పిస్తే సీజనల్‌గా వచ్చే వ్యాధుల నుంచి పశువులను రక్షించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, పశు వైద్య సిబ్బంది జంగయ్య, వసంత, మాధవి, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల ఆరోపణలు అవాస్తవం



మాట్లాడుతున్న కార్పొరేటర్ అర్జున్

బడంగ్‌పేట్: తనపై బీజేపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిజం కాదని బడంగ్‌పేట్ బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్యగంటి అర్జున్ అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అర్జున్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్సార్ హయాంలో అప్పుడు హోంమంత్రిగా ఉన్న సబితారెడ్డి బడంగ్‌పేట దళితులకు 2010లో సర్వేనెంబర్-2లో జీవో 493 జీవో కింద 60 గజాల చొప్పున పట్టాలు అందచేశారని గుర్తుచేశారు. అయితే పట్టాలు తీసుకున్న వారిలో దళితులతో పాటు బీసీలు, అగ్రవర్ణ పేదలు కూడా ఉన్నారని తెలిపారు. ఎప్పుడో జరిగిన విషయాలను బయటకి తీసి, కాలనీలు, గ్రామాల మధ్య చిచ్చుపెట్టేందుకు బీజేపీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు.


ఐదో రోజుకు చేరిన భూ బాధితుల దీక్ష



దావుత్‌ఖాన్‌గూడలో నిరసన దీక్ష చేస్తున్న

బడంగ్‌పేట: దావుత్‌ఖాన్‌గూడలో సర్వేనంబర్-2లో భూ బాధితుల కుటుంబాలు కలిసి గురువారం ఐదో రోజు నిరసన దీక్షలు చేపట్టారు. బడంగ్‌పేట నుంచి నాదర్‌గుల్ వెళ్లే ప్రధాన దారిలో ఉన్న భూమి వద్ద బాధితులు, మహిళలు పిల్లలతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. మంత్రి సబితారెడ్డి 3 వందల కుటుంబాలకు 120 గజాల చొప్పున ఇవ్వాలని కోరారు. దశాబ్దాలుగా ఈ భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్నామని తెలిపారు. దీక్షలు చేపట్టిన వారిలో రాములు, ధనరాజ్, రాజు, విజయ, రేణుక, శ్రీనివాస్, మహేందర్, లక్ష్మీబాయ్, యాదయ్య, లక్ష్మమ్మ, కలమ్మ, అంజమ్మ, అండాలు, రమేష్, రాములు, ఉమాకాంత్, రాజ్ కుమార్, సురేష్, మురళి తదితరులున్నారు.

యువజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



చిలుక ఉపేందర్‌రెడ్డిని అరెస్టు చేసిన చైతన్యపురి పోలీసులు

దిల్‌సుఖ్‌నగర్: రాష్ట్రంలోని నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి చెల్లించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యువజన కాంగ్రెస్ నాయకులను చైతన్యపురి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ఉద్యోగాలు ఇవ్వకుండా నోటిఫికేషన్లతో కాలయాపన చేస్తూ యువతను ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని వెంటనే చెల్లించాలని, లేకపోతే ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు అరెస్టయిన వారిలో వంగాల శ్రీకాంత్ రెడ్డి శ్రీధర్, హరి, శ్రావణ్, విజయ్, అనుదీప్, ఐతగోని శివ గౌడ్, శ్రీనాథ్, నగేష్, రాజు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



బడంగ్‌పేటలో విద్యార్థినీలకు నులి పురుగుల మందు వేస్తున్న మేయర్ పారిజాత



మీర్‌పేట: జిల్లెలగూడలో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్న మేయర్

మహేశ్వరం: సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి పేర్కొన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని కేసీ తండా సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునితా అంధ్యానాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ డి.వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీఓ నర్సింహ, కేసీ తండా సర్పంచ్ జె.మోతిలాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: అల్బెండజోల్ మాత్రల పంపిణీని వైద్య శాఖ సిబ్బంది మున్సిపాలిటీ కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో పాటు, 19 సంవత్సరాల వయస్సు ఉన్న వారిందరికి ఈ మందులు వేస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్ కె.మధు మోహన్, కమిషనర్ బి.వెంకట్రామ్, కౌన్సిలర్ విలాస్ పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో..

బడంగ్‌పేట్: బడంగ్‌పేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మందుల పంపిణీ చేపట్టారు. కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత విద్యార్థినీలకు నూలి పురుగుల నివారణ మందులు వేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్పొరేటర్‌లు గౌర రమాదేవి, పి.సుదర్శన్‌రెడ్డి, రాళ్లగూడం సంతోషి శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారులు అనిత, నర్సింగ్‌రావు, బాలమణి, అఫ్రీన్, తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్‌తో మేలు అధికం

మీర్‌పేట: పిల్లల్లో రక్తహీనత, పోషకాహారలోపం రాకుండా అల్బెండజోల్ మాత్రలు ఎంతో మేలు చేస్తాయని మీర్‌పేట కార్పొరేషన్ మేయర్ దుర్గాదీప్‌లాల్ చౌహాన్ తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లెలగూడలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ మాత్రలు వాడడం వలన పిల్లలు శారీరక, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఎంఈఓ కృష్ణయ్య, కార్పొరేటర్ గజ్జెల రాంచందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరళ, యూపీహెచ్‌సీ వైద్యురాలు డా.వైశాలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎంపీపీ జ్యోతిపాండు, జెడ్పీటీసీ జంగారెడ్డి సూచించారు. గురువారం నేదునూరు మోడల్ స్కూల్, కందుకూరు ఎస్సీ బాలికల గురుకులం, లేమూరు పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత, సర్పంచులు కాసుల రామకృష్ణారెడ్డి, ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం: ఎమ్మెల్యే

ఎల్‌బీనగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపా రు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గురువారం సుధీర్‌రెడ్డి రాష్ట్ర మంత్రులు, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను అసెంబ్లీలోని ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల తీసుకున్న నోటరీ ఆస్తుల క్రమబద్ధీకరణ, రైతు రుణమాఫీ, మెట్రో రైలు పొడిగింపు వంటి నిర్ణయలతో ఎంతో మందికి మేలు జరుగుతుందని తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ఇబ్రహీంపట్నం రూరల్: గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ ఉపాధ్యాయులు శారీరక శ్రమతో పాటు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని తెలిపారు. బోధనేతర పనుల భారం తగ్గించాలని కోరారు.స్వేచ్ఛగా పని చేసే వాతవరణం కల్పించాలన్నారు.టీఎస్‌యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి రవి, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు స్వస్తి

మిషన్ భగీరథ ఎస్ఈ ఆంజనేయులు

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకంతో గ్రామాలకు, పల్లెలకు, తండాలకు త్రాగునీటి సమస్యలు తీరాయని, మిషన్ భగీరథ సూపరింటెండింగ్ ఇంజనీర్(ఎస్ఈ) ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను, స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మండలం కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న మిషన్ భగీరథ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మండల కేంద్రంలోని 2, 3వ వార్డులను అనుసంధానం చేసే విధంగా మరో లక్ష లీటర్ల వాటర్ ట్యాంకు ఏర్పాటుకు నివేదికలు పంపామని తెలిపారు.

మణిపూర్‌లో క్రైస్తవులపై దాడులు ఆపాలి



ఆమనగల్లులో క్రైస్తవుల ర్యాలీ

ఆమనగల్లు: మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఆపాలని కల్వకుర్తి, ఆమనగల్లు పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులను నిరసిస్తూ క్రైస్తవసంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే బీజేపీ ప్రభుత్వం క్రైస్తవులపై దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. తక్షణమే మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యానంద్, ఉపాధ్యక్షుడు శ్రీశైలం, కార్యదర్శి ఆనంద్, ప్రధాన కార్యదర్శి సఫ్యాబేగం, కల్వకుర్తి నియోజక వర్గ బీఎస్పీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌యాదవ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ఆందోళన

హయత్‌నగర్: మణిపూర్‌లో హింసాత్మక సంఘటనలను నిరసిస్తూ దళిత బహుజన సంఘాలు, గిరిజన సంఘాల నాయకులు గురువారం హయత్‌నగర్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సంఘం నాయకుడు పారందస్వామి మాట్లాడుతూ గిరిజనులపై దాడులు చేస్తూ చర్చీలను కూల్చి వేస్తున్నా అక్కడి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దాడుల్లో పాల్గొన్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు రవీందర్, రాజ్‌కుమార్, సత్యనారాయణ, కనకయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఆటతో జీపీ కార్మికుల నిరసన



కందుకూరులో బతుకమ్మ ఆటలతో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు



మహేశ్వరం: భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కందుకూరు: తమ సమస్యల పరిష్కారించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె గురువారంతో 29వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా బతుకమ్మ ఆటలతో పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ బాల్‌రాజ్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కారోబార్లు బాల్‌రాజ్‌గౌడ్, యాదయ్య, హరికృష్ణ, గణేష్, పంచాయతీ కార్మికులు మల్లయ్య, భిక్షపతి, జంగయ్య, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

మహేశ్వరం: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అలువాల రవి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ నాయకులతో కలిసి గ్రామ పంచాయతీ కార్మికులు భిక్షాటన చేసి వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30రోజుల నుంచి తమ డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకుండా విస్మరిస్తుందన్నారు. మండల కన్వీనర్ ఏర్పుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపైనే విద్యుత్ తీగలు.. పొంచి ఉన్న ప్రమాదాలు



రంగ నాయకుల కాలనీలో ఇళ్లపై నుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు

పహాడీషరీఫ్: మామిడిపల్లి రంగనాయకుల కాలనీలోని ఇళ్లపై ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను పక్కకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీలోని ప్రభుత్వ పాఠశాల ఎదురుగా ఉన్న వీధిలో విద్యుత్ వైర్లు ఇళ్ల పైనుంచి వెళుతుండడంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఈదురు గాలులు, వర్షం పడినప్పుడు సమస్య మరింత జఠిలంగా మారుతుందన్నారు. అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని విమర్శించారు. ప్రమాదాలు జరుగకముందే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.